No. of Printed Pages : **6**

# 9251

*Register Number* | | | | | | | |

## Language — Part IV — TELUGU

Time Allowed : 3.00 Hours ] [ Maximum Marks : 100

**గమనిక :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే మీ గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి **నీలం** లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి.

### భాగము - I / PART - I

**(15 మార్కులు)/(15 Marks)**

ఈ క్రింది వానికి **సరైన** సమాధానాలు వ్రాయండి. **15x1=15**

Choose the **correct** answer.

**1.** "నరుడు" అను పదమునకు అర్థము వ్రాయుము.

(అ) దేవుడు (ఆ) మానవుడు (ఇ) రాక్షసుడు

**2.** "యతి" అను పదమునకు నానార్థాలు :

(అ) పద్య విరామం, నియమం, సన్యాసి

(ఆ) మహావాయువు, శూన్యం, దుర్లభం

(ఇ) సోదె, పరిచయం, తెలిది

**3.** "రాజు" అను పదమునకు పర్యాయ పదాలు :

(అ) వంశం, వేణువు, తృణధ్వజం

(ఆ) అంధకారం, తిమిరం, తమస్సు

(ఇ) ఇంద్రుడు, చక్రవర్తి, భూపాలుడు

**4.** "సంధ్య" అను పదమునకు వికృతి వ్రాయుము.

(అ) సత్తి (ఆ) సంజ (ఇ) సత్తు

5. "ఱేడు" అను పదమునకు ప్రకృతి వ్రాయుము.

(అ) స్నేహితుడు (ఆ) కుమారుడు (ఇ) రాజు

6. "మాటలాడు" అను పదమును విడదీసి వ్రాయుము.

(అ) మాటలు + ఆడు (ఆ) మాట + లాడు (ఇ) మాటలు + అడు

7. "మహోన్నత" సంధి పేరేమి ?

(అ) సవర్ణదీర్ఘ సంధి (ఆ) గుణ సంధి (ఇ) ఉకార సంధి

8. "దట్టపు చీకటి" సమాసం పేరు వ్రాయుము.

(అ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

(ఆ) ద్విగు సమాసం

(ఇ) ద్వంద్వ సమాసం

9. "మహావృక్షం" – విగ్రహ వాక్యం వ్రాయుము.

(అ) మహా యొక్క వృక్షం (ఆ) మహాతో వృక్షం (ఇ) గొప్పదైన వృక్షం

10. ఆత్మజుండు + అగు – పదాలను కలిపి వ్రాయుము.

(అ) ఆత్మజుండగు (ఆ) ఆత్మజుండుఅగు (ఇ) ఆత్మజుండాగు

11. నిన్, నున్, లన్, కూర్చి, గురించి __________ విభక్తి ప్రత్యయాలు.

(అ) తృతీయా (ఆ) ప్రథమా (ఇ) ద్వితీయా

12. పద్య పాదంలోని మొదటి అక్షరాన్ని ఏమంటారు ?

(అ) ప్రాస (ఆ) యతి (ఇ) విరామం

13. ం, ఁ, ః – వీటిని ఏమంటారు ?

(అ) ఉభయాక్షరాలు (ఆ) వక్రాలు (ఇ) వక్రతమాలు

14. ఆ, ఈ, ఏ – వీటిని ఏమంటారు ?

(అ) గుణములు (ఆ) వృద్ధులు (ఇ) త్రికములు

15. మ్మ, న్న, గ్గ – వీటిని ఏమంటారు ?

(అ) సంయుక్తాక్షరాలు (ఆ) ద్విత్వాక్షరాలు (ఇ) స్థిరాక్షరాలు

## భాగము - II / PART - II

**(18 మార్కులు / 18 Marks)**

### విభాగము - 1 / SECTION - 1

ఈ క్రింది వానిలో **ఏవేని నాలుగు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **4x2=8**

Answer **any four** questions from the following.

**16.** "మేలుకొలుపు" అను పాఠమునకు కవి పేరు, కాలమును తెలుపుము.

**17.** తిన్నడు తెలిపిన పండ్ల రకాలను పేర్కొనండి.

**18.** ముసలివాని కలలో కనిపించిన అంశాలేవి ?

**19.** తిరుపతిలో వెలసిన గ్రామదేవత ఎవరు ?

**20.** సైనా నెహ్వాల్ ఎప్పుడు ఎక్కడ జన్మించారు ? వారి తల్లిదండ్రుల పేర్లను తెలపండి.

**21.** జంఘాలశాస్త్రి గారు దేనిని అసాధ్యమన్నారు.

### విభాగము - 2 / SECTION - 2

ఈ క్రింది వానిలో **ఏవేని ఐదు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **5x2=10**

Answer **any five** questions from the following.

**22.** సమాసమనగానేమి ? ఉదాహరణనిమ్ము.

**23.** భవిష్యత్కాలం అనగానేమి ? ఉదాహరణనిమ్ము.

**24.** అన్యదేశ్యం అనగానేమి ? ఉదాహరణనిమ్ము.

**25.** "బహువచనం" అనగానేమి ? ఉదాహరణనిమ్ము.

**26.** ఓష్ఠ్యాలు అనగానేమి ? ఉదాహరణనిమ్ము.

**27.** స్త్రీలింగం గురించి వ్రాయుము.

**28.** ఆమ్రేడితం అనగానేమి ? ఉదాహరణనిమ్ము.

## భాగము - III / PART - III

**(18 మార్కులు / 18 Marks)**

### విభాగము - 1 / SECTION - 1

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **2x3=6**

Answer **any two** questions from the following.

**29.** సత్యనాదెళ్ళ ఎప్పుడు, ఎక్కడ జన్మించారు ?

**30.** పానుగంటి వారు సూచించిన స్వభాషా నియమాలు ఏవి ?

**31.** సొంత ఇంటికి, ధర్మ సత్రానికి గల భేదాన్ని వివరించండి.

### విభాగము - 2 / SECTION - 2

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **34**వ ప్రశ్న **తప్పక** వ్రాయవలెను. **2x3=6**

Answer **any two** questions. Q.No. **34** is **compulsory**.

**32.** నగర జీవితంలో వేటిని సమానాంతర రేఖలని పేర్కొన్నారు ? ఎందుకు ?

**33.** పోతన గొప్పతనాన్ని వివరించండి.

**34.** (అ) కలమా! లెమ్మిక .................. బక్కకూలారెడిన్.
అను పద్యమును పాదభంగము లేక వ్రాయుము.

**(లేదా)**

(ఆ) నా వెంట నితఁడు .................. తోడునీడయై వసియింతున్.
అను పద్యమును పాదభంగము లేక వ్రాయుము.

### విభాగము - 3 / SECTION - 3

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులు వ్రాయుము. **2x3=6**

Answer **any two** questions.

**35.** "ఉత్పలమాల" పద్య లక్షణములను వ్రాయుము.

**36.** బహువ్రీహి సమాసం గూర్చి వ్రాయుము.

**37.** ఆత్మనేపదం అనగానేమి ? వివరించుము.

## భాగము - IV / PART - IV

**(25 మార్కులు / 25 Marks)**

అన్ని ప్రశ్నలకు జవాబులిమ్ము. **5x5=25**

Answer **all** the questions.

**38.** (అ) "గరుడ – జంబుకోపాఖ్యానం" అను పాఠమును రచించిన కవి, కాలం, ఇతర రచనలు, బిరుదులు మరియు గ్రహింపబడిన గ్రంథమును పేర్కొనుము.

**(లేదా)**

(ఆ) చెరువుల గుణాన్ని కవి ఎలా వర్ణించారు ?

**39.** (అ) జానపద గేయాలను ఎవరు, ఎందుకు పాడుకుంటారు ?

**(లేదా)**

(ఆ) నందగోపునికి ఆ ఆవంటే ఎందుకంత ఇష్టం ?

**40.** తెలుగులోనికి అనువదించుము.

Unemployment is no reason for the discouragement of higher education. The importance of higher education lies in the fact that knowledge must be pursued for its own sake. It is the proper development of mind and body. It is the purpose of education to teach people how to solve intelligently the cultural, social, economic and political problems of the country.

**41.** క్రింది గద్యము చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

శ్రీకృష్ణుడు, కుచేలుడు ఇద్దరూ బాల్య స్నేహితులు. వీరు సాందీప మహర్షి వద్ద విద్యాభ్యాసం చేశారు. కుచేలుడు నిరుపేద బ్రాహ్మణుడు, అభిమానవంతుడు, విజ్ఞానం గలవాడు, శాంతుడు, ధర్మపరుడు. శ్రీకృష్ణున్ని చూస్తే ఇహపర సౌఖ్యాలు కలుగుతాయి. కుచేలుడు కొన్ని అటుకులను తీసుకుని శ్రీకృష్ణ దర్శనానికి బయలుదేరాడు.

**ప్రశ్నలు :**

1. బాల్య స్నేహితుల పేర్లను తెలుపుము.
2. శ్రీకృష్ణుడు, కుచేలుడు ఎవరి వద్ద విద్యాభ్యాసం చేశారు ?
3. కుచేలుడు ఎటువంటివాడు ?
4. శ్రీకృష్ణుని చూస్తే, ఏం కలుగుతుంది ?
5. కుచేలుడు శ్రీకృష్ణునికి ఏం తీసుకెళ్ళాడు ?

**42.** (అ) నీకు నచ్చిన కవి గురించి మిత్రుడు / మిత్రురాలికి లేఖ వ్రాయుము.

**(లేదా)**

(ఆ) పుస్తక విక్రేతకు దరఖాస్తు రాయండి.

## భాగము - V / PART - V

**(24 మార్కులు / 24 Marks)**

దిగువ ప్రశ్నలకు సమాధానమివ్వండి. **3x8=24**
Answer the following questions.

**43.** (అ) తిరుపతి గంగజాతర పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయుము.

**లేదా**

(ఆ) తెలుగు జానపద గేయాలు పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయుము.

**44.** (అ) చెలిమి అను ఉపవాచక కథాసారాంశమును వ్రాయుము.

**లేదా**

(ఆ) కనువిప్పు అను ఉపవాచక కథాసారాంశమును వ్రాయుము.

**45.** (అ) గ్రంథాలయాలు – వ్యాసం వ్రాయుము.

**లేదా**

(ఆ) ప్లాస్టిక్ వాడకం – నష్టాలు – వ్యాసం వ్రాయుము.

- o O o -